క్లుప్తంగా

బీసీలను విస్మరించిన కేసీఆర్

మిర్యాలగూడ టౌన్ : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అగ్రకులాలకుచెందిన వారిని ఎంపిక చేసి సీఎం కేసీఆర్ బీసీలకు తీరని అన్యాయం చేశారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అయితే వాటికి అగ్ర కులాల వారినే ఎంపిక చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జనాభాలో 50శాతంకు పైగా ఉన్న బీసీలను కేసీఆర్ విస్మరించడం దురదృష్టకరంగా ఉందన్నారు. బీసీలను నాటి నుంచి కేసీఆర్ అణగదొక్కుతున్నారని, బీసీలను విస్మరించిన పార్టీలను ఎన్నికల్లో బొందపెట్టడం ఖాయమన్నారు.

వ్యక్తి అదృశ్యం


యర్రగొర్ల నగేష్

త్రిపురారం: మండల పరిధిలోని అంజనపల్లి గ్రామానికి చెందిన యువకుడు అదృశ్యమైనట్లు మంగళవారం త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్‌ఐ శోభన్ బాబు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అంజనపల్లి గ్రామానికి చెందిన యర్రగొర్ల నగేష్(27) గొర్రెల కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన నగేష్ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు తమ బంధువులు, స్నేహితుల వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో నగేష్ అన్న సతీష్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడిగా హసన్ సలీం

నల్లగొండ టౌన్ : బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ ఉపాధ్యక్షుడిగా హసన్ సలీం నియమితులయ్యారు. ఈ సందర్భంగా హసన్ సలీం మాట్లాడుతూ తనను ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. హసన్ నియామకంపై డాక్టర్ ఏఏఖాన్, నేతాజి, హసన్ కలీం, ఖాజా అజీబుద్దిన్, రియాజుద్దిన్, వాహిద్, ఆసీఫ్, అలీంలు అభినందనలు తెలిపారు.

ప్రోత్సాహకం అందజేత

చండూరు : అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైన శిర్దేపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారిణి గంట గీతకు కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మంగళవారం రూ.15,000 వేల ప్రోత్సాహకం అందించారు. గీత ఇటీవల మధ్యప్రదేశ్‌లో జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ తరుపున ఆడి ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది. ఏప్రిల్ 6 నుంచి నేపాల్‌లో జరిగే కబడ్డీ పోటీలకు భారతదేశం తరుపున ఆడబోతుంది. గంట గీతది నిరుపేద కుటుంబం కావడంతో ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ అధినేత కస్తూరి చరణ్ ఆర్థిక సహాయం ప్రకటించారు. కార్యక్రమంలో సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, గంట రాము, మారగోని శ్రవణ్‌కుమార్, పేసర్ల హరీశ్, కారింగు సాయికుమార్, కనగాని లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని కలిసిన డిండి వాసి


రాహుల్‌గాంధీతో బికుమాండ్ల రాకేష్

డిండి : లండన్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీని డిండి మండల కేంద్రానికి చెందిన ప్రవాస కాంగ్రెస్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు బికుమాండ్ల రాకేశ్ కలిశారు. లండన్‌లో రాహుల్ గాంధీ ప్రవాస భారతీయులతో ఏర్పాటు చేసిన సమావేశంలోకలిసనట్లు పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర గురించి వివరించినట్లు తెలిపాడు.

మహిళా దినోత్సవానికి హాజరుకావాలి

గుర్రంపోడు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిడమనూరులోని బాలాజీ పంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి వేడుకలు నిర్వహిస్తున్నట్లు అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాళ్లు, ఎస్ఎస్‌జీ లీడర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, ఉద్యోగులు హాజరుకావాలని కోరారు.

ఊరూ.. వాడా వసంతోత్సవం


హాలియా : హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే భగత్, బీఆర్ఎస్ నాయకులు


మిర్యాలగూడ అర్బన్ : హోలీ వేడుకల్లో పాల్గొన్న డీఎస్పీ, సిబ్బంది

హోలీ.. హోలీల రంగ .. హోలీ చెమ్మకేళీల హోలీ.. అంటూ చిన్నపెద్ద తేడా లేకుండా జరుపుకునే పండుగ.. ఈ పండుగను వసంతోత్సవం, రంగుల పండుగల అని పిలుచుకుంటారు. ఈ పండుగను మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజ కవర్గాల్లోని ఊరు, వాడా.. పల్లె పట్నంలో అంతా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. – సాక్షి నెట్‌వర్క్


హాలియా : హోలీ వేడుకల్లో చిన్నారులు


నాగార్జునసాగర్‌లో..


మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ చైర్మన్ భార్గవ్‌కు రంగు పూస్తున్న భార్య


తిరుమలగిరిలో హోలీ వేడుకల్లో యువకులు


గుర్రంపోడులో..


అడవిదేవులపల్లిలో..


త్రిపురారంలో..


దేవరకొండ : బీఎన్ఆర్ కాలనీలో..


చింతపల్లి : రంగులు చల్లుకుంటున్న యువకులు


పెద్దవూరు : హోలీ సంబరాల్లో యువత


మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సీపీఎస్ ఉద్యోగులు


మిర్యాలగూడ : బస్టాండ్ వద్ద హోలీ సంబరాల్లో భాగంగా నృత్యాలు చేస్తున్న గిరిజనులు


మిర్యాలగూడ టౌన్ : హనుమాన్‌పేటలో..

వైభవంగా శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి కల్యాణం

మిర్యాలగూడ : వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో కొలువైన శ్రీపార్వతీరామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని మంగళవారం తెల్లవారుజామున వేద పండితులు సతీశ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప గ్రామాలతోపాటు ఆయా మండలాల్లోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులకు మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ఎల్గపల్లి వెంకటేష్‌లక్ష్మీ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మిర్యాలగూడ రూరల్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీను తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేకల వెంకన్నజ్యోతిర్మయి దంపతులు, సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీప్రవీణ్, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీటీసీ మేక లలిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కోల పాపయ్య, రామాంజనేయులు, కృపాకర్ రావు, గురువారావు, ధర్మకర్తలు అంజయ్య, వెంకన్న, సతీష్, సంధ్య, జయమ్మ, ఎండోమెంట్ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.


కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

అంగన్‌వాడీలో మహిళా దినోత్సవం

పెద్దవూర : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి, ఏసీడీపీఓ సువర్ణతో పాటు ఉపాధ్యాయురాళ్లను శాలువాలు, పూల మాలతో సత్కరించి, మెమోంటోలను అందించారు. ఏ.శైలజ, జ్యోత్స్న, కమలాబాయి, శ్రీదేవి, ఎల్లమ్మ, విజయలక్ష్మీ, మంగమ్మ పాల్గొన్నారు.


మహిళలను సన్మానిస్తున్న అంగన్‌వాడీలు

ఘనంగా వేంకటేశ్వర స్వామి తిరుకల్యాణం


వాహన సేవలో పల్లకి మోస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్


కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నిడమనూరు : మండలంలోని ముప్పారంలో మంగళవారం నిర్వహించిన స్వామి వారి తిరుకల్యాణోత్సవంలో ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలు పాల్గొన్నారు. మూడు రోజులుగా ముప్పారంలో శ్రీ అలివేలు మంగ, పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం స్వామి వారి తిరుకల్యాణం, వాహన సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఆలయ చైర్మన్ వెంకటరమణ, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సర్పంచ్ అల్లం శ్రీను, ఎంపీటీసీ భాస్కర నాగేంద్రనారాయణ, బొల్లం రవి, మేరెడ్డి విజయేందర్‌రెడ్డి, గుర్వయ్య, సత్యపాల్ పాల్గొన్నారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి


బుద్ధవనంలో విద్యార్థుల సందడి

నాగార్జునసాగర్ : హోలీ సందర్భంగా మంగళవారం విద్యాలయాలకు సెలవులుండటంతో అంతర్జాతీయ పర్యాటక ప్రాంతామైన నాగార్జునసాగర్‌లో పర్యాటకుల సందడి నెలకొన్నది. ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో సాగర్ సందర్శనకు వచ్చారు. ఆంధ్రా ప్రాంతంలోని పలనాడు జిల్లా మాచర్లనుంచి సెంటాన్స్ పాఠశాల విద్యార్థులు సాగర్ సందర్శనకు వచ్చారు. బుద్ధవనంలోని జాతక కళల పార్కు తపోవనం, స్థూపాపార్కు తదితర ప్రాంతాలను సందర్శించారు. మహాస్థూపంలోని రెండో అంతస్తులోగల ధ్యానమందిరంలో ఆసక్తిగల విద్యార్థులు ధ్యానం చేశారు.

మహిళల సారథ్యంలోనే..

- ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులే అధికం
- ప్రజాప్రతినిధులుగా ఉత్తమ సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు


మిర్యాలగూడ ఎంపీపీతో మండల స్థాయి మహిళా అధికారులు



హాలియా : అనుముల మండలంలో మహిళా అధికారులే అధికంగా ఉన్నారు. మండల తహసీల్దార్‌గా మంగ, ఎంపీడీఓగా లక్ష్మి, వ్యవసాయ అధికారిగా సంతోషి, ఏపీఓగా శ్యామలా, ఏపీఎంగా కళావతి, సీడీపీఓగా గంధం పద్మావతి ఉన్నారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ, ఎంపీపీ సుమతి, వైస్ ఎంపీపీ సైతం మాలే అరుణ ఉండటం విశేషం. అనుముల మండలంలో 21 పంచాయతీలకు 11 మంది మహిళా సర్పంచ్‌లు, నలుగురు ఎంపీటీసీలు మహిళలు ఉన్నారు. హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా అందులో ఆరుగురు మహిళా కౌన్సిలర్లు ఉన్నారు.

మిర్యాలగూడలోనూ..

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో అందరూ మహిళా మనులే.. మండల పరిషత్ అభివృద్ధి అధికారిని గార్లపాటి జ్యోతి లక్ష్మి, ఇంజనీరింగ్ కన్సల్టెషన్ కళావతి, టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, రాజేశ్వరీ, సౌజన్య, అండాలు ఉన్నారు. మండల పశువైద్యాధికారినిగా దుర్గారమాదేవి, సీడీపీఓగా మమత, ఐబీ ఏఈ విజయలక్ష్మిలు కూడా ఉన్నారు. వీరితో పాటు మండల పరిషత్ కార్యాలయంలో నలుగురు అటెండర్లు కూడా మహిళలే. ఎంపీపీగా నూకల సరళహన్మంతరెడ్డి, 19మంది ఎంపీటీల్లో 10మంది మహిళలు ఉన్నారు. 46 గ్రామ పంచాయతీల్లో 23మంది సర్పంచ్‌లు మహిళలు ఉన్నారు. పురుషులకు మేము ఏమీ తక్కువ కాదంటూ పని చేస్తూ అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా దూసుకువెళ్తున్నారు.

త్రిపురారం : మండలంలో మహిళా అధికారులు ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటూ ఉత్తమ సేవలందిస్తున్నారు. త్రిపురారం మండల జెడ్పీటీసీగా ధనావత్ భారతీ, ఎంపీపీగా అనుముల పాండమ్మ ఎంపికయ్యారు. మండల ఎంపీడీఓగా అలవేలు మంగమ్మ, తహసీల్దార్ కేసీ ప్రమీలా, వ్యవసాయ అధికారిగా సరిత, పశువైద్యాధికారిగా డాక్టర్ శశికళ, పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌గా ప్రియాంక , ఎంపీడీఓ కార్యాలయ సూపరిటెండెంట్‌గా సత్యప్రభ, ఆర్ఐగా ఝాన్సీ మండలంలో విధులు నిర్వహిస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారు.

మహిళా సాధికారికతకు నిదర్శనం



మండలంలో సింహభాగం ప్రజాప్రతినిధులగా మహిళలమే ఉండడం మహిళాసాధికారికతకు నిదర్శనం. సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలు రాణిస్తూ గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నాం. ప్రజాప్రతినిధులుగా తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేస్తూ ముందుకు వెళ్తున్నాం

– పేర్ల సుమతి, ఎంపీపీ, అనుముల

మహిళగా పుట్టినందుకు గర్వపడుతున్నా



మహిళగా పుట్టినందుకు గర్వపడుతున్నా. హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తనవంతు బాధ్యతలు నిర్వహిస్తున్నా. నేటి సమాజంలో ఆటుపోట్లు ఉన్నా మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు.

– వెంపటి పార్వతమ్మ, చైర్‌పర్సన్ హాలియా మున్సిపాలిటీ

ప్రజాప్రతినిధిగా సంతృప్తికరంగా ఉంది



మండల ప్రజా ప్రతినిధిగా ఎంపిక అయ్యి ఎంపీపీగా పాలన సాగించడం సంతృప్తికరంగా ఉంది. సమాజంలో మహిళలను చిన్న చూపు చూడడం సరైందికాదు. మహిళలు ఇటు కుటుంబంతో పాటుగా వారు చేస్తున్న వృత్తిని దైవంలా భావిస్తారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి మహిళ చదువుకోవడం తప్పనిసరి. ఏ పదవీలో ఉన్నా, ఏ వృత్తిలో ఉన్నా మహిళలు వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకుసాగితే ఏదైనా సాధ్యమే అని నిరూపించవచ్చు.

– అనుముల పాండమ్మ, ఎంపీపీ, త్రిపురారం

ఆడపిల్లగా పుట్టడం అదృష్టం



భార్యగా, తల్లిగా, కూతురుగా, అక్కగా ఇలా సమాజంలో అనేక రూపాల్లో ఉంటూనే కుటుంబంలో ఏ సమస్య వచ్చినా నీనున్నాను అనే అండగా నిలిచేది ఆడవాళ్లు మాత్రమే. అందుకే ఆడపిల్లగా పుట్టడం ప్రతి మహిళా అదృష్టంగా భావించాలి. వివక్ష, వేధింపుల ఎదుర్కొంటూనే ఎందరో మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు. – డాక్టర్ విజయ, గైనకాలజిస్ట్, మిర్యాలగూడ

ఆడబిడ్డలకు అండగా నిలవాలి

కొండమల్లేపల్లి : ఆడ పిల్లలను చదువుల్లో ప్రోత్సహించాలని, ప్రభుత్వాలు మహిళా సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని గుర్రపుతండా కాంగ్రెస్ పార్టీనాయకులు రమావత్ సేవానాయక్ కోరారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలంలోని గుర్రపుతండా గ్రామపంచాయతీలో ఇక నుంచి ఆడ పిల్లల పెళ్లికి తనవంతుగా సేవాన్న కల్యాణ కానుకగా రూ.1,016, ఆడ బిడ్డ జన్మిస్తే రూ.1,016 అందించనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు, బ్రూణ హత్యలను రూపుమాపేందుకు తనవంతు కృషి చేయనున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండాలి


- నేషనల్ జూనియర్ టెన్నిస్ క్రీడాకారిణి నూకల శాన్వితరెడ్డి



నిడమనూరు : అమ్మాయిలకు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉండాలని, వారు ఎదిగేందుకు సహకరించాలని జూనియర్ నేషనల్ టెన్నిస్ క్రీడాకారిణి నూకల శాన్వితరెడ్డి సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆమె మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన నూకల వేణుగోపాల్ రెడ్డి (పటాన్‌చెరువు సీఐ) పెద్ద కూతురు శాన్విత రెడ్డి. ఆమె హైదరాబాద్‌లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నది. లాన్ టెన్నీస్ ప్లేయర్‌గా అండర్ 12 విభాగంలో రెండు సార్లు, అండర్ 14 విభాగంలో రెండు సార్లు నేషనల్స్‌కి ఆడింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన టోర్నీలతో పాటు విదేశీ పోటీల్లో పాల్గొన్నారు. లింగ వివక్ష చూపించవద్దని, వారు ఎంచుకున్న రంగంలో రాణించడానికి సహకరించాలని సూచించారు. మహిళ ఎదిగితే కుటుంబం, సమాజం బాగుపడుతుందని తెలిపారు. వచ్చిన అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు.

ప్రారంభమైన సాగర మాత మహోత్సవాలు


విద్యుత్ దీపాలతో అలంకరించిన సాగరమాత మందిరాలు



నాగార్జునసాగర్ : సాగర్ ప్రాజెక్టు ఆవలివైపు విజయపురిసౌత్‌లో మంగళవారం సాగర మాత మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సమష్టి దివ్య బలిపూజ కార్యక్రమంలో గోరంట్ల గురుశ్రీ గోపు జోసఫ్ భక్తులనుద్దేశించి ప్రసంగించారు. శాంతి, సమాధానం, ప్రేమ, కరుణ, వాత్సల్యాలను భక్తులకు ప్రసాదించాలని కోరారు. పరిశుద్ధాత్మ ఆయిన ఏసు క్రీస్తుకు జన్మను ప్రసాదించిన సాగర మాత (మరియమ్మ)ఆశీస్సులు ఎల్లవేళలా మీయందు ఉంటాయన్నారు. పరిపూర్ణమైన హృదయంతో, జ్ఞానంతో, వివేకంతోఏసుక్రీస్తును ప్రార్థించాలన్నారు. ఆ తరువాత సాగర మాత మహోత్సవాల సందర్భంగా ఆలయాలను, జపమాల క్షేత్రాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. దీనికి ముందు ఉదయం 5.30గంటలకు సాగర మాత విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్‌చే, 6.30గంటలకు గురుశ్రీ జోసఫ్ తంబి అన్నెంచే దివ్యబలిపూజ, 10గంటలకు గోరంట్ల గురుశ్రీ గోపు జోసఫ్‌చే జపమాల, స్తుతి ఆరాధన, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదాన కార్యక్రమం, 2గంటలకు గురుశ్రీ గోపు జోసఫ్‌చే వాక్య పరిచర్య, స్వస్థతా ప్రార్థనలు సాయంత్రం 5.30గంటలకు రెంటచింతల విచారణ గురువులు గురుశ్రీ ఏరువ లూర్దు మర్రెడ్డిచే జపమాల, నవదిన జపములు, తేరు ప్రదక్షణ, దివ్యబలిపూజ 7.30గంటలకు క్రొవ్వత్తులతో తేరు ప్రదక్షిణ నిర్వహించారు. రాత్రి 8గంటలకు సాగర మాత కళాకారుల బృందంచే సాగర మాత -సహాయమాత బుర్రకథ, రాత్రి 9గంటలకు ధనవంతుడు- బీదలాజరు బైబిల్ నాటకం నిర్వహించారు.

భారీగా తరలివచ్చిన భక్తులు

సాగర మాత మహోత్సవ ప్రారంభమైన మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో విజయపురిసౌత్ కళకళలాడింది. స్థానిక లాంచీ స్టేషన్ సెంటర్ నుంచి సాగర మాత దేవాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా తినుబండారాల కేంద్రాలు, ఫ్యాన్సీషాపులు, వివిధ రకాలైన ఆట బొమ్మల షాపులు వెలిశాయి. సాగర మాత ప్రాంగణంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జెయింట్‌వీల్, రంగులరాట్నాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాగర మాత దేవాలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు.


దివ్యబలిపూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు